భూ వివాదం.. మాటల యుద్ధం..!

- ఉమ్మడి జిల్లాలో భూ వివాదాలు
- రాప్తాడులో వైసిపి, టిడిపి మధ్య మాటల యుద్ధం
- సత్యసాయి జిల్లా కూటమిలో కుమ్ములాట

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూ వివాదాలు ఒక్కొక్కటికిగా చెలరేగుతూనే ఉన్నాయి. ఇటీవల అనంతపురం నగర శివారులోని విద్యారణ్య నగర్‌లో చోటు చేసుకున్న భూ వివాదం అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి మధ్య మాటల యుద్ధాన్ని రాజేస్తోంది. భూములను అధికారపార్టీ నేతలు కాజేసే కుట్ర చేసి ఎన్నో ఏళ్ళుగానున్న సామాన్య జనాన్ని నిరాశ్రయులు చేసారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు తొలగిస్తున్న 69 సెంట్ల స్థలమే కాకుండా ఇంకా పెద్దఎత్తున భూములను తమ వశం చేసుకునే ప్రయత్నాలను అధికార పార్టీ నాయకులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శోత్రీయం భూముల పేరుతో ప్రజలను వెళ్లగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయని, వాటిని న్యాయపరంగా ఎదుర్కొంటామని ఆయన చెబుతున్నారు. దీనికి ప్రతిగా టిడిపి నాయకులు ప్రకాష్‌రెడ్డిపై ప్రత్యారోపణలు చేస్తున్నారు. ఇలా రెండు పార్టీల నడుమ గత రెండు రోజులుగా మాటల యుద్ధం నడుస్తోంది.

సత్యసాయి జిల్లాలో భూ వివాదాలు జోరుగా సాగుతున్నాయి. ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, బిజెపి నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డిలపై ఆరోపణలు చేశారు. కియా పరిశ్రమ వద్దనున్న 200 ఎకరాల భూముల విషయంలో గత కొన్నేళ్లుగా వివాదం నడుస్తోంది. అది ఇటీవల తారా స్థాయికి చేరింది. ఇది నడుస్తున్న క్రమంలోనే అడవిబ్రాహ్మణపల్లి వద్ద గిరిజన భూములను ఎంపిపి ఆదినారాయణ కాజేసారంటూ మరో రకమైన ఆరోపణబ తెరపైకి వచ్చింది. దీనిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వీటిని ఆయన అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు ప్రకటించినట్టు ప్రకటనలు సోషియల్ మీడియాలు గత కొన్ని రోజులుగా చక్కర్లు కొడుతున్నాయి. అనంతపురం జిల్లా తాడిపత్రిలోనూ భూముల విషయాల్లో అధికార, ప్రతిపక్షపార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ భూములను వైసిపి నేతలు కాజేసారంటూ అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుండగా, వాటికి ప్రతివిమర్శలు వైసిపి నేతలు చేస్తున్నారు. ఇద్దరి మధ్య మాటల యుద్ధాలు తారా స్థాయికి చేరుతున్నాయి. భూముల చుట్టూ రాజకీయాలు నడుస్తున్నాయి. రాజకీయా పార్టీల నాయకుల పరిస్థితి ఇలా ఉంటే సామాన్యులు మాత్రం ఇళ్ల స్థలాలు, సాగు భూమి కోసం నేటికీ ఎదురు చూసే పరిస్థితులు నెలకొన్నాయి. రెవెన్యూ సదస్సుల్లో అత్యధికంగా భూ సమస్యలొచ్చాయి. వాటి పరిష్కారాలు మాత్రం నామ మాత్రంగానే ఉండడం గమనార్హం.

పుట్టపర్తిలో పేదలతో కలిసి ప్రదర్శన చేస్తున్న సిపిఎం నాయకులు

మహాధర్నా సందర్భంగా ప్రసంగిస్తున్న వి.రాంభూపాల్

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

- ఎన్నికల హామీలన్నీ అమలు చేయాలి
- ఉపాధి బిల్లులు, పక్కా గృహాలు ఇవ్వాలి
- రైతులకు నష్టం చేకూర్చే హంద్రీనీవా లైనింగ్ పనులను అడ్డుకుంటాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్,
- ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి
- ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి కలెక్టరేట్ వద్ద మహాధర్నా

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో పేదల సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీలను అమలు చేకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే ప్రజలతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆ పార్టీ, ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరేట్ ఎదుట మంగళవారం నాడు మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, కూలీలు, మహిళలు, పేద ప్రజలు హాజరయ్యారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రజలు ఎర్రజెండాల చేతబట్టుకుని కలెక్టరేట్ వరకు మహాప్రదర్శన నిర్వహించారు. ఉపాధి పెండింగ్ బిల్లులు ఇవ్వాలని... పక్కా గృహాలు వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని.. ఎన్నికల హామీలు చేయాలని ప్రదర్శనలో నినాదాలు చేశారు. కలెక్టరేట్ వద్ద మండుటెండలో బైటాయించి నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఈఎస్.వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ధర్నా చేపట్టారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం ఎందుకు..?
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.రాంభూపాల్

ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పరిష్కరించకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కూటమి ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ ప్రశ్నించారు. మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో టిడిపి హయాంలో అసంపూర్తిగా నిర్మించిన టిట్కో ఇళ్లను వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోలేదన్నారు. వైసిపి హయాంలో 32,856 జగనన్న ఇళ్లు మంజూరు అయితే ఇందులో మూడు వేల ఇల్లు కూడా పూర్తి కాలేదన్నారు. పుట్టపర్తి మున్సిపాల్టీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో 1600 ఇళ్లు మంజూరు కాగా అందులో కేవలం 260 పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ నిర్మాణాలు జరిగిన ప్రాంతంలో కూడా మౌలిక సదుపాయాలు లేక అక్కడ ఇళ్లు నిర్మించుకున్న పేదలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. టిట్కో గృహాలు పూర్తి కాకనే బ్యాంకుల నుంచి అప్పు కట్టమని పేదలకు నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. పేదులకు రెండు సెంట్లలో ఇంటి నిర్మాణం చేసి నిలువ నీడ ఇచ్చేందుకు కూడా పాలకులకు చేతులు రాకపోవడం దుర్మార్గం అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో కార్పొరేట్ అదానీకి 32 వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టేలా ప్రభుత్వం అన్ని చర్యలూ పూర్తి చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా దళిత, గిరిజన గ్రామాలకు శ్మశాన వాటికలు లేవన్నారు. హిందూపురం ప్రీకాట్ మిల్లు ద్వారా ఉపాధి పొందుతున్న కార్మికులను వీధిన పడేసేలా ఈ పరిశ్రమ మూతబడుతున్నా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందించక పోవడం విచాకరం అన్నారు. ఈ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

హంద్రీనీవా లైనింగ్ పనులు చేస్తే అడ్డుకుంటాం
ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

సీమ ప్రజలు, రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూర్చేలా ప్రభుత్వం హంద్రీనీవా లైనింగ్ పనులు చేపడితే రైతులు, కూలీలతో కలిసి తాము అడ్డుకుంటామని ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. మహాధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమ ప్రజలకు హంద్రీనీవా ఎంతో ముఖ్యమైనదని చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు అందుకు విరుద్ధంగా లైనింగ్ పనులు చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కాలువ లైనింగ్ పనులు చేస్తే భూగర్భ జలాలు అడుగంటి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. కుప్పంకు నీరు అందించాలనే కుట్రతో అనంత, కడప, కర్నూలు జిల్లా రైతులకు అన్యాయం చేయొద్దని ముఖ్యమంత్రిని కోరారు. ఈ జిల్లా రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని లైనింగ్ పనులు ఆపి, వెడల్పు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న 12 నెలల బిల్లులను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. రైతులు పండించిన పంటలన్నింటికీ గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటినీ ఎలాంటి షరతులూ లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం సమస్యలతో కూడిన వినతిపత్రాలను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, రైతు సంఘం, సిఐటియు నాయకులు హరి, జంగాలపల్లి పెద్దన్న, జిఎల్.నరసింహులు, శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి దిల్షాద్, జెడ్పీ శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పెద్దన్న, ఎస్ఎఫ్ఐ పవన్, పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబా పలువురు మహిళలు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

భూ మాఫియాగా ముదిగుబ్బ ఎంపిపి

విచారణ చేసి చర్యలు తీసుకోండి - ఆర్డీవోను కోరిన సిపిఎం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో భూ మాఫియాగా మారిన ముదిగుబ్బ ఎంపిపి, బిజెపి నాయకుడు ఆదినారాయణ యాదవ్‌పై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.నాగేంద్రకుమార్, ఎం.బాలరంగయ్య, వి.రామిరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు రామాంజినేయులు, బిహెచ్.రాయుడులు అనంతపురం ఆర్‌డిఒ కేశవనాయుడును మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతపురం రూరల్ మండలం ఇటుకులపల్లి గ్రామ రెవెన్యూ గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 248 / 1సి 1, 248/1సి 2లో కోట్ల రూపాయల విలువజేసే ప్రభుత్వ భూమిని బిజెపి నేత కబ్జా చేశారన్నారు. ఈ భూమిని కబ్జా నుంచి కాపాడి పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలన్నారు. ఇదే విధంగా అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఇటుకులపల్లి రెవెన్యూ, పంచాయతీ చెందిన సర్వేనెంబర్ 248 /1సి1, 248/1సి2 ప్రభుత్వ భూమి దాదాపు 9.47 ఎకరాలు ఉందన్నారు. రూ.20 కోట్ల విలువజేసే ఈభూమిని కొందరు ఆక్రమించారన్నారు. ఈ భూమికి సంబంధించి స్థానికేతరుడైన ఆత్మకూరు మండల, గ్రామానికి చెందిన ఆవుల శివశంకర్ రెడ్డి అనే వ్యక్తికి 2004 సంవత్సరంలో 9.47 ఎకరాలకు పాస్‌బుక్ ఇచ్చారని తెలిపారు. ఆవుల శివ శంకర్ రెడ్డి 2014 సంవత్సరంలో యాడికి మండల రిజిస్టర్ ఆఫీస్‌లో ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్‌కు 0.78 సెంట్లు అమ్మినట్లు రెవెన్యూ రికార్డులో నమోదయిందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంత మంది మిగిలిన భూమిని ప్లాట్‌లు వేసి అమ్మేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని స్థానికంగా నివాసం ఉన్నవాళ్లు కాకుండా ఆత్మకూరు ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఈ భూ అక్రమాలపై సమగ్రంగా విచారణ చేపట్టాలన్నారు. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ భూ అక్రమాలపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ధీర్ఘకాలికంగా నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్, ఎస్.సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఏవో భాస్కర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాల సమస్యలతో వందలాది మంది ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఉద్యోగ విరమణ ఉపాధ్యాయుల తుది చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందన్నారు. జెడ్‌పిపిఎఫ్ ఖాతాలకు సంబంధించి సుదీర్ఘ కాలంగా మిస్సింగ్ క్రెడిట్స్ నవీకరణ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, నరేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో బయట వ్యక్తులు చోద్యం చూసిన అధికారులు

ప్రజాశక్తి-పుట్లూరు

సమావేశంలో కూర్చొన్న బయట వ్యక్తులు

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం నిర్వహించింది సర్వసభ్య సమావేశమా.. లేక ప్రయివేటు కార్యక్రమమా..? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. ఎంపిపి రాఘవరెడ్డి అధ్యక్షతన ఎంపిడిఒ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేవలం సభ్యులు మాత్రమే హాజరవ్వాలి. అయితే ప్రజాప్రతినిధుల స్థానంలో బయట వ్యక్తులు వచ్చి దర్జాగా సీట్లలో కూర్చొన్నారు. దీంతో సమావేశాన్ని చూసిన ప్రజలు సమావేశమా..లేక ప్రయివేటు కార్యక్రమమా..? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సమావేశానికి బయట వ్యక్తులు హాజరైనా ఎంపిడిఒగానీ, కార్యాలయ సిబ్బందిగానీ అడ్డుకోకపోవడం బాధాకరం. బయట వ్యక్తులను చూసిన కొంతమంది సభ్యులు సమావేశానికి వచ్చామా.. లేక ఏదైనా పార్టీ సమావేశానికి వచ్చామో అర్థం కావడం లేదని చర్చించుకోవడం కనిపించింది. ఈ సమావేశం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సమక్షంలోనే జరగడం విశేషం.

స్మార్ట్‌మీటర్లపై కూటమి ద్వందవైఖిరి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సిపిఎం ఆధ్వర్యంలో 'విద్యుత్ షాక్'ల బుక్‌లెట్ విడుదల

బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విషయంలో టిడిపి కూటమి ఎన్నికల ముందు ఒకలా.. తర్వాత మరోలా వ్యవహరించి తన ద్వంద వైఖరిని ప్రదరిస్తోందని సిపిఎం నాయకులు విమర్శించారు. విద్యుత్ సంస్కరణలతో ప్రజలపై పడుతున్న భారాలను తెలియజేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రూపొందించిన 'జగన్ సర్కారు పోయి- బాబు ప్రభుత్వం వచ్చినా విద్యుత్ షాకులు' అనే బుక్‌లెట్‌ను మంగళవారం నగరంలోని సప్తగిరి సర్కిల్ ఆటోస్టాండ్ వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రజలపై విద్యుత్ భారాలు తప్పలేదన్నారు. అదానీతో సెకి జగన్‌తో చేసుకున్న ఒప్పందాలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం మరింత వేగంగా ముందుకు వెళ్తుండడం సిగ్గుచేటన్నారు. విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామంటూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ప్రతి ప్రసంగంలోనూ చెప్పారన్నారు. అధికారంలోకి రాగానే ఆ హామీని వదిలేశాడన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే పగులగొట్టాలని పిలుపునిచ్చిన నారా లోకేష్ ఇప్పుడు ఆయాన స్వయంగా ఏర్పాటు చేయిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సెకి ఒప్పందాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన టిడిపి నాయకులు ఇప్పుడు ఎక్కడికెళ్లారని ప్రశ్నించారు. సెకితో డిస్కంలు ఒప్పందం చేసుకోవడాన్ని తొలి నుంచి సిపిఎం, ఇతర వామపక్ష పార్టీలు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు అయితే ప్రజలపై మరింత విద్యుత్ భారం పడుతుందన్నారు. తక్షణం కూటమి ప్రభుత్వం స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకుని, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్ర కుమార్, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు టి.రామాంజినేయులు, ముత్తుజా, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వడ్డీపై 50 శాతం రాయితీ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఈనెల 31వతేదీలోపు చెల్లిస్తే వడ్డీపై 50శాతం రాయితీ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కమిషనర్ బాలస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున నగర ప్రజలు నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో పన్నులు చెల్లించి రాయితీ పొందాలని కోరారు. అలాగే ప్రజల సౌకర్యార్థం నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం

ఎడిజె ఎం.శ్రీహరి

ప్రజాశక్తి-పామిడి

హక్కులు, చట్టాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని గుత్తి ఆరవ అదనపు న్యాయమూర్తి, గుత్తి మండల న్యాయ సేవా సమితి అధ్యక్షులు ఎం.శ్రీహరి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో గుత్తి మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో)పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేక అనర్థాలకు దారితీస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. వాటిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాది విసి గంగాధర్‌కుమార్, సామాజిక కార్యకర్త బాలాజీ, కోర్టు టైపిస్ట్ ఎస్.సాదిక్‌వలి, ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడిజె ఎం.శ్రీహరి

భూసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

రెవెన్యూ అధికారులకు విప్ 'కాలవ' సూచన

ప్రజాశక్తి-రాయదుర్గం

అధికారులతో మాట్లాడుతున్న విప్ కాలవ శ్రీనివాసులు

నియోజకవర్గంలో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాని విప్ కాలవ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనపై రైతుల్లో నమ్మకం పెరిగిందన్నారు. కావున ఏళ్ల నుంచి ఉన్న భూ వివాదాలను పరిష్కరించాలని కోరారు. ఇటీవల కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజా దర్భార్ పేరుతో తాను నిర్వహించిన కార్యక్రమంలో అందిన ఫిర్యాదులపై చర్యల నివేదికలను తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. అర్హులైన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామం, వార్డుల్లో ఇళ్లస్థలాలు లేని పేదలకు స్థలాల కేటాయింపు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఫిర్యాదుల్లో 70 శాతం రెవెన్యూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయని, వాటిని పరిష్కారించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ వసంతబాబు, తహశీల్దార్లు నాగరాజు, మునివేలు, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, డిఇ రవిప్రకాష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త కుప్పలను తొలగించాలి

పారిశుధ్య కార్మికులపై కమిషనర్ ఆగ్రహం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి

నగరంలోని రామ్‌నగర్, విద్యారణ్య నగర్, కొవ్వూరు నగర్,లక్ష్మీ నగర్, నీలం సంజీవరెడ్డి బంగ్లా ముందు, మెయిన్ రోడ్డులలో ఎక్కడ చూసినా ఉన్న చెత్త కుప్పలను వెంటనే తొలగించాలని కమిషనర్ బాలస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయా ప్రదేశాల్లో చేపట్టిన పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెత్త కుప్ప పాయింట్లు ఉండటంతో కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుభ్రం చేయించారు. తర్వాత ఆజాద్ నగర్, కళ్యాణ్ దుర్గం రోడ్డు,బళ్ళారి రోడ్డు, ప్రతి వీధిని కమిషనర్ తిరిగి చాలా అధ్వానంగా ఉన్నందున హెల్త్ ఆఫీసర్ కు చూపించి ఇలా శానిటేషన్ ఉంటుందా అని ప్రశ్నించారు. రెండవ సర్కిల్ లో పారిశుధ్య పనులు అధ్వానంగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. హెల్త్ ఆఫీసర్ స్వయంగా దగ్గరుండి రెండవ సర్కిల్ లో చెత్త లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తర్వాత అన్నా క్యాంటీన్ బళ్లారి రోడ్డు నందు ఉదయం అల్పాహారం పంపిణీని పరిశీలించారు. అన్నా క్యాంటీన్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఆహార నాణ్యతను పాటించాలని ఆదేశించారు. అక్కడి నుంచి 29వ డివిజన్‌లో కమిషనర్, ఎంహెచ్ఒ సంబంధిత ఇంజనీర్లతో కలిసి శానిటేషన్ మరియు రోడ్ల వర్కులకు సంబంధించి సాయి నగర్ 5వ క్రాస్, 6వ క్రాస్, 7వ క్రాస్ , అంబేద్కర్ భవన్ తూర్పు వైపు ఉన్న రెండు రోడ్లను పరిశీలించారు. తర్వాత అశోక్ నగర్ బ్రిడ్జ్ కి సంబంధించి మొదటి క్రాస్ వైపు పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలని ఇంజనీర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి, డిప్యూటీ ఇంజనీర్ సుభాష్ చంద్రబోస్, అసిస్టెంట్ ఇంజనీర్ హరీష్, శానిటేషన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిపిని పరామర్శించిన జెసి.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-గుత్తి

మురళీధర్‌రెడ్డితో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

మాజీ ఎంపిపి, వైసిపి సీనియర్ నాయకుడు కోనా మురళీధర్‌రెడ్డిని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. సోమవారం రాత్రి మాజీ ఎంపిపి ఇంటిపై గుర్తు తెలియని దుండగులు రాళ్లతో దాడి చేసిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జెసి ప్రభాకర్‌రెడ్డి మంగళవారం మురళీధర్‌రెడ్డి ఇంటికి చేరుకుని ఘటనపై ఆరాతీశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కోనా మురళీధర్‌రెడ్డిని పార్టీల పరంగా కాకుండా తమ కుటుంబ సభ్యుడు, బంధువుగా పరామర్శించామన్నారు. అలాగే వైసిపి పట్టణ,మండల కన్వీనర్లు కె.మధుసూదన్ రెడ్డి, జి.గంగరాజు యాదవ్, సర్పంచి కె.రమేష్‌నాయుడు, కౌన్సిలర్లు వి.వరదరాజులు, ఎన్.ఫారూఖ్, వెంకటసుబ్బయ్య, షేక్‌నజీర్, నాయకులు వై.సుభాష్ రెడ్డి, ఎం.రంగస్వామి, బి.రమేష్‌రెడ్డి, సుంకం రఫీ, నంద్యాల చంద్ర, తదితరులు మురళీధర్‌రెడ్డిని పరామర్శించారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన రైతులందరినీ ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లుట్ల, జంగంరెడ్డిపేట, మడ్డిపల్లి, కుమ్మనమల, రంగినేపల్లి గ్రామాల్లో ఈదురు గాలులకు అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులు, వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. పంట నష్టం విషయం తెలిసిన వెంటనే సిఎంతోపాటు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సంబంధిత అధికారులతో సమీక్ష చేసి నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేసేందుకు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారన్నారు. రాజకీయాలకు సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతి రైతుకూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా నష్టపోయిన రైతుల వివరాల నివేదిక సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాల రంగయ్య, సుదర్శన్‌రెడ్డి, కోమటికుంట్ల కులశేఖర్‌రెడ్డి, కడవకల్లు గోవర్ధన్‌రాజు, తెలుగు యువత అధ్యక్షులు విజయ కుమార్‌రెడ్డి, రంగన్న బ్రహ్మయ్య, నాగేష్, తహశీల్దార్ శేషారెడ్డి, ఎఒ కాత్యాయని, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి : డీఎస్పీ

వాహనదారులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు, గూగుడు రోడ్డు, సంత మార్కెట్‌లో సిఐ కౌలుట్లయ్యతో కలిసి ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా దుకాణాల ముందు, రోడ్డుకు అడ్డంగా ఉంచిన ద్విచక్ర వాహనదారులు, తోపుడుబండ్ల వారితో మాట్లాడారు. ఇటీవల మండల కేంద్రంలో కాలంతో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోందన్నారు. ద్విచక్ర వాహనాలు, తోపుడుబండ్లు తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకరించాలని కోరారు. స్థానిక స్టేట్‌బ్యాంకు సమీపంలో ద్విచక్ర వాహనాలు ఎక్కువగా ఉంచడంతో ట్రాఫిక్ సమస్య అధికమవుతోందన్నారు. అదేవిధంగా దుకాణాల ముందు ఎవరైనా ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా వాహనాలు పెట్టినట్లైతే అపరాధ రుసుం విధించడంతో పాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ శింగనమల ఎస్ విజయకుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

దెబ్బతిన్న అరటి తోటను పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పుట్లూరు

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లుట్ల, జంగంరెడ్డిపేట, మడుగుపల్లి, మడ్డిపల్లి గ్రామాల్లో ఇటీవల వీచిన ఈదురుగాలులు, గాలివానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో సచివాలయాలతోపాటు ఆర్‌బికెలను ఏర్పాటు చేసి రైతులకు ఏ కష్టం వచ్చినా వెంటనే అధికారులు వెళ్లి ఎప్పటికప్పుడు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి పదిరోజుల వ్యవధిలోనే నష్ట పరిహారం అందించామన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతన్నలను గాలికి వదిలేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంగంరెడ్డిపేట మహేశ్వర్‌రెడ్డి, మడుగుపల్లి నాగేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచిపై దాడి వెనుక వైసిపి నేతలు

ఎమ్మెల్యే పరిటాల సునీత

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజాశక్తి-రాప్తాడు

మండలంలోని జి.కొత్తపల్లి మాజీ సర్పంచు మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం వెనుక మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హస్తం ఉందని ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శించారు. రుద్రంపేట సమీపంలోని మదర్ థెరిస్సా కాలనీలో సోమవారం మధ్యాహ్నం మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. దీంతో అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైసిపి నుంచి మోహన్‌రెడ్డి టిడిపిలోకి వచ్చాడనే నెపంతోనే దాడి చేసినట్లు తెలుస్తోందన్నారు. ఓ భూమి వ్యవహారంలో సుధాకర్‌రెడ్డి, దివాకర్ రెడ్డిలు దౌర్జన్యంగా వ్యవహరిస్తుండగా బాధితుల పక్షాన మోహన్ రెడ్డి నిలబడ్డారన్నారు. అప్పుడే నిన్ను చంపేస్తామంటూ వైసిపి నాయకులు అన్నట్లు బాధితుడు చెప్పాడన్నారు. ఈ దాడి వెనుక గాండ్లపర్తి కొత్తపల్లి సర్పంచు భర్త కృష్ణారెడ్డి ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. అయితే ప్రకాష్‌రెడ్డి పాత్ర లేకుండా ఇది జరిగే అవకాశం లేదని ఘంటాపథంగా చెప్పారు. అది మంచి పద్ధతి కాదని.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాల మూసివేత ప్రకటన

SADGAMAYA ACADEMY OF EDUCATION AND REHABILITION, Anantapuramu.(Regd 757/2002)

మా సంస్థ ఆధ్వర్యంలో ఎ.నారాయణపురం గ్రామం, అనంతపురం మండలంలో నడుపుతున్న సేజ్ (SAGE) పాఠశాల (1వ తరగతి నుండి 10వ తరగతి వరకు) అనివార్యకారణాల వల్ల 2021-22 విద్యా సంవత్సరం నుండి మూసి వేయబడినది. కావున విద్యార్థులు/తల్లితండ్రులు ఈ విషయాన్ని గమనించి రికార్డులు/సర్టిఫికెట్లు కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

సం/-కార్యదర్శి
Cell: 9441889596

IN THE COURT OF THE VI ADDL DISTRICT JUDGE : GOOTY

E.P. No:168/2020 in O.S. No: 24/2014

Between:

Challa Navaneeswara Reddy ...**Decree Holder**

V/S

1.Yenugula Akkamma
2.Yenugula C.Pulla Reddy
3.Yenugula Sreenivasa Reddy
4.Mrs.Varalakshmi
5.Mrs.Vijaya

...**Judgment Debtors**

3వ ప్రతివాదికి నోటీసు

J.Dr.No.3:Yenugula Sreenivasa Reddy S/o Late Y.Chenna Reddy, Hindu, aged 47 years, Contractor, D.No.17-1194, Raj endra Nagar, Guntakal, Anantapuram Dist,

డిక్రీ హోల్డర్‌కు రావలసిన E.P. మొత్తము వసూలు చేయుటకు గాను J.Dr కు చెందిన షెడ్యూల ఆస్థిని పై కోర్టుయందు వేలం వేయుటకు E.P.దాఖలు చేసియున్నాడు. మీ యొక్క హాజరు నిమిత్తం తేదీ:07-04-2025 నాటికి వాయిదా వేసియున్నారు. ఆ దినం మీరు పై కోర్టు ఎదుట ఉదయం 10:30 గం॥లకు వకీలు ద్వారా గానీ స్వయంగా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పై అర్జీ మీ పరోక్షమందు తీర్మానం కాగలదు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

(G.Venkata Reddy),
Advocate for D.Hr., Gooty.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆత్మకూరు : రెండు రోజుల క్రితం మండల పరిధిలోని సనప గ్రామంలో మృతిచెందిన టిడిపి కార్యకర్తల కుటుంబాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ వాహనాల పరిశీలన

బొమ్మనహాల్ : అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను రాయదుర్గం ఆర్‌టిఒ నరసింహారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుబడిన వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లు, వాటి విలువ అంచనా వేయడానికి పరిశీలించినట్లు తెలిపారు. ఆయా వాహనాలను త్వరలో వేలం వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నబిరసూల్, ఆర్‌టిఒ, పోలీసులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

బుక్కరాయసముద్రం : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఆర్‌డిటి ఎటిఎల్ సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పసలూరు గ్రామంలో ఆర్‌డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే మహిళలు అన్నిరంగాల్లో ముందున్నారన్నారు. ఆడ, మగ అని తేడా లేకుండా పిల్లలను చదివించాలన్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు సి.రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోండి

డిహెచ్‌కు పండ్ల తోటల రైతుసంఘం నేతల వినతి

వినతిపత్రం అందజేస్తున్న పండ్లతోటలు, రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో ఇటీవల కురిసన ఈదురు గాలులు, వండగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, ఎపి పండ్ల తోటల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శివారెడ్డి, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, కౌలు రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాలరంగయ్య, డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక కార్యాలయంలో ఉద్యానవన శాఖ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలు, ఈదురు గాలులతో జిల్లాలో ఉద్యాన పంటలు అరటి, దానిమ్మ, మామిడి, మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతిన్నాయన్నారు. ముఖ్యంగా యల్లనూరు మండలం, నీరజంపల్లి గ్రామం అరటి రైతులైన లక్ష్మీనారాయణ, చిన్న గంగప్ప అప్పులు తెచ్చి దాదాపు 20 ఎకరాల్లో అరటి పంటను సాగు చేశారన్నారు. అయితే గాలి వానకు మొత్తం దెబ్బతినడం, రైతులు అధికారులకు ఫోన్లు చేయడం జరిగింది. స్థానిక అధికారులు సరైన స్పందన రాకపోవడంతో ఆత్మహత్య ప్రయత్నం చేశారని, స్థానిక అధికారులపై చర్యలు తీసుకుని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్టపోయిన అరటి, దానిమ్మ రైతులకు ఎకరాకు రూ.లక్ష, మామిడి, బొప్పాయికి ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు బ్యాంకు రుణాలు రద్దు చేయాలన్నారు. పంట సాగుకు అవసరమైన పెట్టుబడి సాయం ప్రభుత్వం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు, జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, జిల్లా నాయకులు వి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' బిల్లుల చెల్లింపులో జాప్యం

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి-గార్లదిన్నె

జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని జమ్ములదిన్నె గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా కూలీలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ ప్రభుత్వం క్యూబిక్ మీటర్‌కు రూ.300 ఇస్తున్నప్పటికీ నేల గట్టిగా ఉండటంతో తవ్వలేకపోతున్నామని వాపోయారు. అదేవిధంగా 7వ డిస్ట్రిబ్యూటరీ కాలువ పూడిక తీత పనులకు వెళ్తే రోజుకు కేవలం రూ.150 మాత్రమే పడుతోందన్నారు. స్పెషల్ అలియన్స్ లేదని, వేసవికాలం టెంట్లు, మజ్జిగ, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, గడ్డపార ఇవ్వడం లేదని కూలీలు తెలిపారు. 9 వారాల బిల్లులు పడలేదన్నారు. ఉగాది పండుగ వస్తుండటంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం జి.ఓబులు మాట్లాడుతూ తొమ్మిది వారాలుగా ఉపాధి బిల్లులు పడకపోతే కూలీలు ఏం తిని బతకాలని ప్రశ్నించారు. ఫారంఫాండ్ నిర్మాణంలో క్యూబిక్ మీటర్‌కు రూ.800కు పెంచాలని, కనీస కూలి రూ.500 ఇవ్వాలని, వేసవికాలంలో స్పెషల్ అలవెన్స్, మజ్జిగ, ఒఆర్ఎస్, టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి, మండల అధ్యక్షులు వలి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్యకు నమోదు చేసుకోండి

జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

మర్తాడులో విశిష్ట నమోదు తీరును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-గార్లదిన్నె

జిల్లాలోని ప్రతి రైతూ విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సోమశేఖర్‌తో కలిసి మంగళవారం ఎర్రగుంట్ల, మర్తాడు, గార్లదిన్నె రైతు సేవాకేంద్రాల్లో చేపట్టిన రైతుల విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 29వ తేదీలోపు రైతు విశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్టర్ చేసుకోకపోతే ప్రభుత్వ పథ కాలకు అనర్హులు అవుతారన్నారు. ముఖ్యంగా రుణాలు పొందే ందుకు అవకాశం ఉండదన్నారు. ఇప్పటి వరకు మండలంలో 11 వేల మంది రైతులకు 4500 మంది నమోదు చేసుకున్నారన్నారు. కావున రైతులందరూ ఆధార్‌కార్డు, పాస్‌బుక్, వన్‌బి, ఆధార్ లింక్డ్ మొబైల్ నమోదు చేసుకోవాలని కోరారు.

అనంతపురం : అనంతపురం రూరల్ మండలంలో మొత్తం రైతులు 9,061 మందికి 3,006 మంది రైతులు విశిష్ట గుర్తింపు కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వ్యవసాయ అధికారిణి జె.శశికళ తెలిపారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలకు వెళ్లి రైతుల విశిష్ట నమోదును పరిశీలించారు. ఈసందర్భగా ఆమె మాట్లాడుతూ మండలంలో చాలామంది రైతులు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ చేసుకోలేదన్నారు. కావున రైతు సోదరులందరూ మీ పరిధిలోని రైతు సేవాకేంద్రాల్లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.మురళీకృష్ణ, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలోని రైతులు విశిష్ట నెంబర్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిణి మండల వ్యవసాయ అధికారి సుచరిత సూచించారు. మంగళవారం మండల పరిధిలోని తలుపూరు, బి.యాలేరు, మదిగుబ్బ, సనప గ్రామాలను సందర్శించి రైతుల రిజిస్ట్రేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 9,200 మంది రైతులు ఉండగా ఇంత వరకూ 3769 మంది మాత్రమే నమోదు చేసుకున్నారన్నారు. మిగిలిన రైతులు కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కావున వెంటనే రైతులు మీ పరిధిలోని రైతు సేవాకేంద్రాలకు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, ఆధార్‌కు లింకు అయిన ఫోన్ నెంబర్‌ను తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ సుజిత, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : రైతు విశిష్ట గుర్తింపు కార్డులు ప్రతి రైతు కచ్చితంగా తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో రైతులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా రైతులు వ్యవసాయ సాగు విధివిధానాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా పప్పుశనగలను మద్దతు ధర రూ.5,650 కొనుగోలు చేస్తోందన్నారు. కావున రైతులు రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ భరత్, విహెచ్ఎ గోపాల్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం చేసి చూపుతాం

ఎమ్మెల్యే పరిటాల సునీత

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని, రానున్న రోజుల్లో సంక్షేమం అంటే ఏంటో చేసి చూపుతామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో నియోకవర్గంలోని పలువురికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 21మంది బాధితులకు రూ.25 లక్షల చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాప్తాడు ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తానని మాటిచ్చానని... ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. పేదలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వేణుగోపాల్, రూరల్ మండలం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికా విద్యను ప్రోత్సహించాలి

టిడి జనార్ధన్‌ను కోరిన నల్లాని రాజేశ్వరి



టిడి జనార్ధన్‌తో నల్లాని రాజేశ్వరి

ప్రజాశక్తి-అనంతపురం

దేశ సమగ్రాభివృద్ధి కోసం బాలికా విద్యను ప్రోత్సహించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త నల్లాని రాజేశ్వరి కోరారు. మంగళవారం అనంతపురానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్‌ను మంగళవారం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ, బాలికావిద్యకు ప్రోత్సాహం, మహిళా సాధికారత సాధన కోసం తాను నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బాలలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిఇఒ గుత్తా హరిసర్వోత్తమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

శింగనమల : వైసిపి నాయకులు ఆలూరు సాంబ శివారెడ్డి మాతృమూర్తి నారాయణమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం సమీపంలో ఉన్న ఎస్ఆర్ఐటి కళాశాలలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా దాదాపు 102 యూనిట్ల రక్తాన్ని సేకరించి ప్రభుత్వం ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం.రంజిత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మానవతా బ్లడ్‌బ్యాంకు కన్వీనర్ తరిమెల అమర్నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడిపై అప్రమత్తత అవసరం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలో నీటి ఎద్దడి రానీయకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా మండలంలో చేతికొచ్చిన పంటలు నష్టపోవడం బాధను కలిగించిందన్నారు. ఇకపోతే వేసవి దృష్ట్యా విద్యుత్ అంతరాయం జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యవసాయం, హౌసింగ్ సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా సక్రమంగా నీరు అందించాలన్నారు. మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ - ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నియోజవర్గానికి 500 మంజూరైనట్లు తెలిపారు. శిక్షణ తర్వాత కుట్టు మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాఘవరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు, ఎంపిడిఒ అలివేలమ్మ, తహశీల్దార్ శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంచి ర్యాంకునకు సమిష్టిగా కృషి చేద్దాం

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియుకు మంచి ర్యాంకు సాధించేందుకు సమిష్టిగా కృషి చేద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలకులో విసి హెచ్.సుదర్శనరావు ఆదేశాల మేరకు మెకానికల్ విభాగం సెమినార్ హాల్‌లో మంగళవారం 'ఔట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఒబిఇ) ఫిలోసోఫీ బ్లుమ్ టాక్సనమీ' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ఔనత్యాన్ని మరింత మెరుగు పరుచుకోవడానికి సూచనలు, సలహాలతోపాటు బోధన నాణ్యత ప్రమాణాలు రూపొందించే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కీ నోట్ స్పీకర్‌గా హైదరాబాద్ ఇంటర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ క్వాలిటీ అక్రిడేషన్ చీఫ్ ఎగజీ స్యూరిటీవ్ ఆఫీసర్ టి.రవీంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

యాడికి : వేసవి ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో ఆశాకార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం యాడికి, కమలపాడు కోనుప్పలపాడు గ్రామాలోని ఆశా కార్యకర్తలతో నిర్వహినంచిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే చేపట్టాన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ జుబేదా, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, పిహెచ్ఎన్ వెంకటలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

గేట్ ఫలితాల్లో జెఎన్‌టియు విద్యార్థికి 7వ ర్యాంకు

ర్యాంకు సాధించిన పి.హేమంత్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ అభ్యశిస్తున్న పి.హేమంత్‌రెడ్డి గేట్ (గ్రాడ్యుయేట్ ఆప్టిటుడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్) 2025 అర్హత పరీక్షల్లో 7వ ర్యాంకు సాధించారు. కంప్యూటర్ సైన్సు ఇంజినీరింగ్‌లో 7వ ర్యాంకు సాధించిన హేమంత్ రెడ్డిని జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శనరావు, ఒఎస్‌డి విసి ఎన్.దేవన్న, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కె.మాధవి, విభాగాధిపతి కెఎఫ్ భారతి, కంప్యూటర్ సైన్సు విభాగం ఆచార్యులు అభినందించారు.

నేరాలు ఘోరాలు

అంతర్‌రాష్ట్ర ద్విచక్రవాహన దొంగలు అరెస్టు

రూ.16 లక్షల విలువజేసే 18 వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-అనంతపురం

ద్విచక్రవాహనాలను సులువుగా దొంగలించే అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను అనంతపురం సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.16 లక్షలు విలువజేసే 18 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం జిల్లా పోలీసు కాన్ఫిరెన్స్ హాల్లో అదనపు ఎస్పీ డివి రమణమూర్తి వెల్లడించారు. అనంతపురం భవానీనగర్‌కు చెందిన వనరస జితేంద్ర, అలియాస్ సిద్దు, అనంతపురం ఇందిరాగాంధీ నగర్‌కు చెందిన షేక్ తౌహీద్, శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం, ముత్యాల చెరువు గ్రామానికి చెందిన నల్ల నాచప్పగారి గణేశ్, నూర్‌మహమ్మద్‌తో పాటు మరో మైనర్ బాలుడు కలిసి దొంగతనాలు చేస్తుండేవారు. వీరంతా మూడు ముఠాలుగా ఏర్పడి అనంతపురం, కడప జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లారు. వీరంతా జూదం, తాగుడు వ్యసనాలకు అలవాటుపడి దొంగతనాలు చేయడం ప్రారంభించారు. జిల్లాలో దొంగలపై నిఘా వేయాలని అనంతపురం ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు నిఘా పెంచారు. ఇందులో భాగంగా అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనంతపురం సిసిఎస్, అనంతపురం వన్‌టౌన్, త్రీటౌన్ సిఐలు ఇస్మాయిల్, జైపాల్ రెడ్డి, రాజేంద్రనాథ్ యాదవ్, శాంతిలాల్, సిబ్బంది ప్రత్యేక బందంగా ఏర్పడి నిందితులు కోసం గాలించారు. ఇందులో భాగంగా అందని సమాచారం మేరకు అనంతపురం ఎస్‌జెఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నిందితులను మంగళవారం నాడు అరెస్టు చేశారు. వీరి నుంచి వివిధ కంపెనీలకు చెందిన రూ.16 లక్షలు విలువజేసే 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆస్తి కోసం తండ్రిని చంపిన తనయుడు

రాయదుర్గం రూరల్ : ఆస్తికోసం తండ్రినే తనయుడు చంపిన ఘటన రాయదుర్గం మండల పరిధిలోని టి.వీరాపురంలో మంగళవారం జరిగింది. ఈ ఘటనలో సుంకప్ప (68) అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. సుంకప్పకు నలుగురు కుమార్తెలు, కుమారుడు వన్నూరు స్వామి ఉన్నారు. వన్నూరు స్వామి గొర్రెల వ్యాపారం చేసుకుని జీవించేవాడు. సుంకప్పకు ఉన్న రెండు ఎకరాల భూమిని తనకు ఇవ్వాలని పలుమార్లు వన్నూరుస్వామి గొడవ పడేవాడు. ఈనేపథ్యంలో ఇంట్లో నిద్రిస్తున్న తండ్రిపై కొడవలితో నరికి చంపాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎటిఎం కేంద్రంలో అగ్ని ప్రమాదం

రెండు మిషన్లు, మూడు మోటార్ సైకిళ్లు దగ్ధం

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని ఎటిఎం కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఎటిఎం మిషన్లు, మూడు మోటార్ సైకిళ్లు, ఒక సైకిల్ కాలిపోయాయి. అర్ధరాత్రి 1- 15 గంటల సమయంలో పట్టణంలోని బళ్లారి రోడ్డు నీలకంఠేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఎస్‌బిఐ ఎటిఎం కేంద్రంలో ఎసి నుంచి పొగలు రావడానికి సెక్యూరిటీ గార్డ్ గమనించాడు. వెంటనే విషయాన్నిబ్యాంకు అధికారులకు తెలియజేశాడు. విద్యుత్ మెయిన్ స్విచ్‌లను ఆఫ్ చేయాలని అధికారులు సూచించగా ఆఫ్ చేయడానికి తలుపు తెరవగా ఒకసారిగా ఎసి నుంచి పెద్దఎత్తున మంటలతో కూడిన పేలుడు శబ్ధం వెలువడింది. దీంతో సెక్యూరిటీ గార్డు భయపడి వెనక్కు వచ్చాడు. సమాచారాన్ని బ్యాంకు అధికారులకు, అగ్నిమాపక దళానికి, భవన యజమానికి తెలిపాడు. వెంటనే అగ్నిమాపక బందం ప్రమాద స్థలానికి చేరి మంటలను అదుపు చేసేందుకు కృషి చేశారు. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడటంతో రెండు ఎటిఎం మిషన్లు కాలిపోయాయి. అంతేగాక ఈ మంటలు పక్కన వరండాలో నిలిపి ఉన్న రెండు మోటార్ సైకిళ్లు, ఒక స్కూటీ, ఒక సైకిల్ కాలిపోయాయి. అంతేకాక సమీపంలో ఉన్న గృహోపకరణాల దుకాణం, గార్మెంట్స్ మెటీరియల్ దుకాణం, ఫొటో స్టూడియో, ఒక డెంటల్ క్లినిక్ లో కూడా మంటలు వ్యాపించాయి. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. రాయదుర్గం పోలీస్ ఇన్స్‌పెక్టర్ జయనాయక్, స్టేట్‌బ్యాంకు చెందిన అధికారులు ఘటనా స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు. ఏసీలోని సిలిండర్ పేలడం వల్ల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి ఉండవచ్చని ప్రాథమిక అంచనా వేశారు. సుమారు రూ.5 లక్షల విలువజేసే మోటార్ సైకిళ్లు పూర్తిగా కాలిపోగా, భవనం దెబ్బతిన్నట్లు భవన యజమాని సోమ పాండురంగ తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.7నుచి 8లక్షల వరకూ నష్టం సంభవించినట్లు సుమా ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు విజయ్‌కుమార్ తెలిపారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాల్య వివాహాలు చేయొద్దు

ప్రజాశక్తి-నార్పల

బాలికలకు వివాహాలు చేయొద్దని ఆరోగ్య విద్యా బోధకురాలు పర్వీన్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బి.పప్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు హాజీరా ఆధ్వర్యంలో లింగ వివక్ష, బాల్య వివాహాల నిర్మూలన, నివారణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు 18, మగ పిల్లలకు 21ఏళ్లు వచ్చిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. అలాకాకుండా బాలికలకు వివాహాలు చేస్తే అనేక దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతేగాకుండా బాల్య వివాహం చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీరాములు, అనసూయమ్మ, మహిళా పోలీస్ రాజేశ్వరి, పాఠశాల ఇన్‌ఛార్జి హెడ్‌మాస్టర్ ఆదినారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గార్లదిన్నె : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ గౌతమి ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాలు, లింగ వివక్షపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సి.వెంకటేష్, సిహెచ్ఓ లోకనాథ్, సిహెచ్ఎన్ అరుణకుమారి, ఎంపిహెచ్ఎస్ విశ్వనాథ్, ఎఎన్ఎం సావిత్రి, హెచ్ఎం సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పావని ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, టీనేజ్ గర్భధారణ నివారణ, వడదెబ్బపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, సిహెచ్ఒ హిమబిందు, హేమలత, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నార్పలలో అవగాహన కల్పిస్తున్న వక్తలు

వర్మీ కంపోస్టు ప్యాకెట్లను చూపుతున్న ఎంపిడిఒ

అమ్మకానికి వర్మీ కంపోస్టు ఎరువు

నార్పల : మండల పరిధిలోని బొందలవాడలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రంలో తయారైన వర్మీకంపోస్టు ఎరువు అమ్మకానికి సిద్ధంగా ఉంచినట్లు ఎంపిడిఒ గంగాదేవి తెలిపారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో వర్మీ కంపోస్టు ఎరువుల ప్యాకెట్లను ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ వర్మీ కంపోస్టు ఎరువు కావాల్సిన రైతులు బొందల వాడలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రానికి వెళ్లి తీసుకోవచ్చన్నారు. కిలో ప్యాకెట్ల రూపంలో తయారు చేసి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఒఆర్‌డి శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

గంగ జాతర

పెద్దపప్పూరు : మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన గంగమ్మ జాతర వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా సోమవారం రాత్రి నుండి అమ్మవారి కథతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున గ్రామస్తులందరూ భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

28న వేలంపాట

కళ్యాణదుర్గం రూరల్ : కంబదూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 28న వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సిఐ సునీల్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాటలో పాల్గొనాలనుకునే వారు రూ.3వేలు ధరావతు చెల్లించి పాల్గొనాలని కోరారు.

కంటి అద్దాల పంపిణీ

యాడికి : జాతీయ అంధత్వ నివారణలో భాగంగా ప్రభుత్వ జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మంగళవారం మండల కేంద్రంలోని నెంబర్-4 ఎంపిపి పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి డివిజన్ జిపిఎంఒ మధుసూదనరాజు, ఎంఇఒ ఆర్.ధనలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ప్రతిభారాణి, జి.పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

బెలుగుప్ప : మండల పరిధిలోని ఆవులెన్న గ్రామానికి చెందిన మైనర్ బాలిక నిన్న సాయంత్రం తోటలోకి వెళ్లి వస్తానని తల్లిదండ్రులకు చెప్పి వెళ్లి కనిపించకుండా పోయినట్లు తండ్రి మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

కళాకారులకు ఆర్థికసాయం

కళ్యాణదుర్గం రూరల్ : పౌరాణిక కళాకారులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మంగళవారం రూ.30వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈనెల 29న పట్టణంలో ప్రదర్శించనున్న పౌరాణిక నాటకాన్ని తిలకించేందుకు రావాలని ఎమ్మెల్యేను కళాకారులు మంగళవారం ఆహ్వానించారు. ఇందుకు స్పందించిన టిడిపి నాయకులు దేవినేని ధర్మతేజ సంబంధిత మొత్తాన్ని కళాకారులకు అందజేశారు.

పొలం బడి

ముదిగుబ్బ : మండలంలోని మంగళమడక, సానేవారిపల్లి గ్రామాలలో మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఫ్‌పిఒలో సభ్యత్వం కలిగిన 11 మంది రైతుల పంట పొలాలను ఎపిఎస్ఒపిసిఒ ఎక్స్‌టర్నల్ ఇన్స్పెక్టర్ రవి, సత్యసాయి జిల్లా ఏవాల్యూయేటర్ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మి నరసింహులు పరిశీలించారు. వ్యవసాయ యాజమాన్య పద్ధతులను వివరించారు. విత్తన ధ్రువీకరణ ప్రాముఖ్యతను తెలిపారు. విత్తన నమూనాలు సేకరించి వాటిని పురుగు మందుల అవశేషాల నిమిత్తం బెంగళూరు ల్యాబ్ కు పంపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ షరీఫ్, ఎఫ్‌పిఒ లక్ష్మీదేవి, ఎపిఎం హేమలత, ఎంపిఇఒ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-అనంతపురం



టిడిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

అనంతపురానికి వచ్చిన టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్దన్‌కు టిడిపి నాయకులు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తదితరులు పుష్పగుచ్ఛాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుమహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, ఆర్యవైశ్య నాయకులు తాటి మధు, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఓంకార్‌రెడ్డి, గోపాల్‌గౌడ్, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, తెలుగు మహిళా నాయకురాళ్లు వడ్డే భవాని, చరిత, ఆయేషా, తదితరులు పాల్గొన్నారు.

దంతాలను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి-గుత్తి

విద్యార్థులు ఆరోగ్యంతోపాటుగా దంతాలను సంరక్షించుకోవాలని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి దంత వైద్యురాలు ప్రశాంతి సూచించారు. మంగళవారం మండలంలోని బేతాపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వరల్డ్ ఓరల్ హెల్త్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతి రోజు దంతాలను శుభ్రంచేసుకోవాలన్నారు. ఎక్కువ సేపు పళ్ల తోమరాదన్నారు. ప్రతి విద్యార్థి హ్యాపీ మౌత్.. హ్యాపీ మైండ్ అనే నినాదంతో జీవిత కాలం దంతాలతో జీవించాలని అన్నారు.మార్చి 20 నుంచి ఏప్రిల్ 20 వరకూ మండలంలోని అన్ని పాఠశాలలు, గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బేతాపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, హెచ్ఎం మహాలక్ష్మి, ఉపాధ్యాయులు రామకృష్ణయ్య, ఓబులపతి, వైద్య ఆరోగ్య సూపర్‌వైజర్లు లాజరస్, ఆంజనేయులు, శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చేసుకోండి

శింగనమల : రైతులు మీ పరిధిలోని రైతుసేవా కేంద్రాలకు వెళ్లి విశిష్ట నంబర్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అన్వేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఇప్పటి వరకూ కేవలం 2501 మంది రైతులు మాత్రమే రిజిస్టర్ చేసుకున్నారన్నారు. మిగిలిన రైతులు త్వరలోనే చేసుకోవాలని కోరారు.

అన్న క్యాంటీన్ తనిఖీ

గుత్తి : పట్టణంలోని గాంధీ కూడలి సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు, ఆన్‌లైన్ సిస్టం ద్వారా ప్రజలకు అందిస్తున్న టోకన్లు, సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. ప్రస్తుత వేసవికాలం సందర్భంగా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్‌బాషా, ఎఇ హరికిరణ్, శానిటేషన్ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాలు అందజేత

పుట్టపర్తి రూరల్ : ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మహిళా చేయుత కేంద్రం సెక్రటరీ ఆర్. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మంగళవారం పుట్టపర్తి మండలంలోని పెడబల్లి గ్రామంలో వందమంది పేద మహిళలకు గుర్తించి వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి 2కేజీల గోధుమపిండి, కేజీ కంది బేడలు, చక్కెర,రవ్వ, సేమియా, వంటనూనెతో కూడిన ఆరురకాల సరుకుల కిట్‌ను ఎస్ఐ లింగన్న చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో కంటి డాక్టర్ డాక్టర్ బషీర్ అహ్మద్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-అనంతపురం

రంజాన్ తోఫా పంపిణీలో అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న ముస్లిములు

పివికెకె ఇంజినీరింగ్ కాలేజీలో మైనార్టీ సెల్, స్టూడెంట్ యాక్టివిటీ సెల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్ ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత కీ నోట్ స్పీకర్‌గా విశ్రాంత డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమీర్‌బాషా రంజాన్ పవిత్రత, ఉపవాస దీక్ష గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ అనురాగ్‌రెడ్డి, స్టూడెంట్ యాక్టివిటీ సెల్ కన్వీనర్ ఆనంద్ డాంపెల్లా, మైనార్టీ సెల్ కన్వీనర్ బాబా సలాహుద్దీన్ పాల్గొన్నారు.

అనంతపురం : రంజాన్ పండుగను పురస్కరించుకుని వైసిపి మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నియాజ్ ఆధ్వర్యంలో నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న క్యాన్ పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-అనంతపురం

పిఎం విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని వడ్డే వెంకటేశులు వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సూచనలతో ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద 18 రకాల కుల వృత్తులకు శిక్షణ ఇచ్చి రోజు కూలి రూ.500 ఇస్తూ రుణ సదుపాయం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ టీం పవన్‌కుమార్, సుధాకర్, మహిళా సంఘాల ఆర్పీలు, మహిళా నాయకురాలు గౌరీ, పద్మావతి, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుక పంపిణీ

రాయదుర్గం : రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని మక్కా మసీద్ యూత్ ఆర్గనైజేషన్ 400 నిరుపేద ముస్లిం కుటుంబాలకు మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి, పోలీస్ ఇన్స్‌పెక్టర్ జయానాయక్ దాదాపు 400 కిట్లు పేదలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ సైపుల్లా, ముస్లిం మత పెద్దలు అయుబ్ ఖాన్, మున్సిపల్ ఇంజినీర్ రవిప్రకాష్ నాయుడు, మక్కా మసీద్ యూత్ ఆర్గనైజేషన్ ప్రతినిధి మహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు

నేడు గుమ్మఘట్టలో ప్రజాదర్బార్

రాయదుర్గం : నియోజకవర్గం పరిధిలోని గుమ్మఘట్ట మండల కేంద్రంలో బికెపి కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటన వెలువడింది. ఈ కార్యక్రమానికి విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై వినతులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మట్కా నిర్వాహకుల అరెస్టు

పామిడి : పామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో మట్కారాస్తున్న నలుగురు అరెస్ట్.వారి వద్ద నుంచి 4,300 నగదు, 2 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర మట్కా రాస్తున్నారనే సమాచారంతో దాడులు చేసి మట్కా బీటర్లను అరెస్ట్ చేశామని సిఐ యుగంధర్ తెలిపారు. నలుగురిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసులు రామాంజనేయులు, శ్రీనివాసులు, రవీంద్ర, ఇమ్రాన్ పాల్గొన్నారు.